12వ ముద్రణ
58,000 COPIES SOLD

ది

# సీక్రెట్

విజయానికి అంతిమ సూత్రం



## వేణు భగవాన్

స్వయం ఉపాధిలో విజయం సాధించిన ఒక యువకుడు వ్రాసిన విజయ రహస్యం.

# ఈ పుస్తక విజయం మార్పుకి చిహ్నం

1999 లో మొదలుపెట్టి 2002లో విడుదల చేసిన పుస్తకం నేటికీ ఎంతోమందికి ఉపయోగపడుతుండడం ఇందులోని విజయ సూత్రాలు కాలాతీతం అని తెలియచేస్తుంది. ఈ పుస్తకం వలన స్ఫూర్తి పొంది, ఆచరణలో పెట్టి లబ్ది పొందినవారు, పరుల ప్రయోజనం కోసం కార్యక్రమాలు తలపెట్టినవారినుండి అభినందనలు నేటికీ వస్తూనే ఉన్నాయి.

ఈ పుస్తకం నన్ను ఒక రచయితగా, ప్రేరణాత్మక వక్తగా నిలబెట్టడమే కాక నా తదుపరి పుస్తకం అయినటువంటి ది ఫైర్, అమ్మా, నాన్న ఓ జీనియస్ పుస్తకాలను కూడా పాఠకులకు సుపరిచితం చేసింది. నేడు ఆంగ్లంలో ఎంతో విజయం సాధించిన పుస్తకాలు తెలుగులోకి అనువదించబడడం ఒక శుభ పరిణామం. ఎన్ని గొప్ప పుస్తకాలు వచ్చినా, ప్రాంతీయ పరిస్థితులు ఇక్కడ రచయితలకే అవగతమౌతాయని ఇటువంటి పుస్తక విజయాలే తెలియచేస్తాయి.

గృహస్థ ధర్మాన్ని నిర్వహిస్తూ, పదిమందికి ఉపయోగపడుతూ వేలాది మంది మనసుల్లో చోటుచేసుకోవడం నా జన్మ సార్ధకమనే భావనను కలుగచేస్తుంది. జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, రచయితగా, వక్తగా నిలబెట్టిన ప్రజలకు, పుస్తక విక్రయదార్లకు, పంపిణీదారులకూ కృతజ్ఞతలు.

**– వేణు భగవాన్**

# ది సీక్రెట్

## విజయానికి అంతిమ సూత్రం

**వేణు భగవాన్**

స్వయం ఉపాధితో విజయం సాధించిన ఒక యువకుడు వ్రాసిన విజయ రహస్యం.

# ది సీక్రెట్

విజయానికి అంతిమ సూత్రం
– వేణు భగవాన్

© రచయితవి

ప్రథమ ముద్రణ : ఆగస్ట్ 2002
12వ ముద్రణ(రివైస్డ్): ఏప్రిల్ 2011
(50 వేల ప్రతులు)

మూల్యం: 150/-

ఫాంట్స్ – పేజ్ లేఅవుట్ : ముద్రిక
కవర్ డిజైన్ : ఆలేటి రతన్ కుమార్
ఫోటో కర్టెసీ : విల్లార్ట్ ఫోటోగ్రఫీ

ప్రింటింగ్: శ్రీదేవి గ్రాఫిక్స్, హైదరాబాద్.
ఆఫ్ సెట్: ఇండిగో ప్రెస్, హైదరాబాద్.
స్పాట్ లేమినేషన్: కీర్తి ప్రింట్స్, హైదరాబాద్.
పబ్లిషింగ్ : వి–బిల్డ్, హైదరాబాద్.
సోల్ డిస్ట్రిబ్యూషన్: విశాలాంధ్ర బుక్ హౌస్.

ప్రతులకు :
విల్లార్ట్, క్యూపిడ్ కర్వ్ కాంప్లెక్స్,
రోడ్ నం. 1, బంజారా హిల్స్,
జలగం వెంగళరావు పార్కు ముందు,
హైదరాబాద్–500 034.

e-mail: venubhagavan@gmail.com
website: www.vbild.com
For bulk copies contact:
9849000239 / 9246171818.

# The Secret

(Vijayaniki Antima Sutram)

By V. Venu Bhagavan

© Author

Fist Edition: August, 2002
Twelth Edition (Revised): April, 2011

Price : Rs. 150/-

Fonts & Page Layout : mudrika
Cover Design : Aleti Ratan Kumar
Photo Courtesy : Villart Photography

Printing: Sridevi Graphics, Hyd.
Offset: Indigo Press, Hyd.
Spot Lamination: Kirtii Prints, Hyd.
Publishers : V-BILD, Hyd.
Distribution: Vishalandhra Book House

For Copies:
**VILLART**
Cupid Curve Complex,
Rd. No. 1, Banjara Hills,
Opp. J.Vengal rao Park
Hyderabad - 500 034

For bulk copies contact:
9246171818 / 9849000239
e-mail : vb@vbild.com
website : www.vbild.com

# తొలిమాట

ఒకటే జీవితం! మరోటి ఉందో లేదో తెలియదు! ఇప్పటికే ఎన్నో సంవత్సరాలు గడిచిపోయాయి. ఇంకెంత కాలం? ఏం చేస్తే జీవితం మారుతుంది? ఎప్పటికీ ఇలా బ్రతకాల్సిందేనా? ఇలాంటి ప్రశ్నలు మీ మనసుకు ఎప్పుడైనా వచ్చాయా? బహుశా వచ్చే ఉంటాయి. లేకపోతే ఈ పుస్తకం మీ చేతిలో ఉండదు.

మీరు కష్టపడి కొంత విజయం సాధించి ఉండవచ్చు. కానీ దేనిని పణంగా పెట్టి? మీ కుటుంబం? ఆరోగ్యం? మనశ్శాంతి? సంతోషం?...

మనలో ఉన్న ప్రతిభను గుర్తించడమెలా? జీవితానికి ఒక ప్రయోజనం కల్పించు కోవడమెలా? జీవిత లక్ష్యం ఏర్పరచుకోవడం ఎలా? ధనవంతులు కావడం ఎలా? అనుకున్నది సాధించడం ఎలా? లాంటి పలు ప్రశ్నలకు సమాధానం కాగలదని విశ్వసిస్తున్నాను.

ఈ చాప్టరు వ్రాస్తున్నప్పుడు ఒక యువకుడు వచ్చి ఈ పుస్తకం ఎవరు చదువుతారు? చదివి ఎవరైనా ఆచరిస్తారా? ఎవరికైనా ఉపయోగపడుతుందా? అని అడిగాడు. నిజమే చాలా మందికి చదివే అలవాటు లేక పోవచ్చు. చదివే అలవాటున్నవారు వేరే పుస్తకంతో పోల్చవచ్చు. కానీ నేను ఈ పుస్తకంలో వ్రాసిన 'ది సీక్రెట్' అనే భావప్రపంచం ఆధారంగా, ఇది చేరవలసిన వారికి ఖచ్చితంగా చేరుతుంది. ఎంతమంది కావాలి, చరిత్ర సృష్టించడానికి? ఆ కొద్దిమందికి ఈ పుస్తకం సింహబలాన్ని ఇస్తుంది. అది మీరే కావొచ్చు.

ఈ పుస్తకంలో ఇమిడి ఉన్న ఎన్నో విషయాలు మీ విజయానికి అత్యంత కీలకమని నేను నమ్ముతున్నాను. ప్రత్యేకంగా లక్ష్య సాధన వెనక ఉండే ఒక భావప్రపంచం గురించిన విషయాలు మీ ఆలోచనా దృక్పదాన్ని మార్చగల శక్తివంతమైన ఆయుధాలు. మీరు విజయానికి అత్యంత చేరువలో ఉన్నారు. దానికి సాక్ష్యం ఈ పుస్తకం మీ చేతిలో ఉండడమే.

మీ విజయాన్ని కోరుకుంటూ...

**వేణు భగవాన్**

# కృతజ్ఞతలు

ఒక పుస్తకం వ్రాయడమంటే అది ఒక యజ్ఞం అనీ. అదీ ఒక రచయితకానటువంటి వ్యక్తి వ్రాయడమంటే మహా యజ్ఞం అనీ, ఒక వ్యాపారం చేస్తున్న వ్యక్తి వ్రాయడమంటే, ఒక తపస్సు అనీ అనుభవ పూర్వకంగా తెలుసుకున్నాను. దీనికి ఎంతో సహనం, సమయం, శ్రద్ధతో పాటు ఎందరివో సహాయ సహకారాలు లభించాలి. ఎన్నాళ్ళనుండో వ్రాయాలని అనుకుంటున్న ఈ కలను నిజం చేసుకోవడానికి, స్వయంగా కంప్యూటర్‌లో తెలుగు టైపు నేర్చుకుని ప్రశాంతంగా వ్రాయడం కోసం, వ్యాపారాన్ని సహోద్యోగులకు అప్పగించి, కొన్ని నెలలు సెలవు తీసుకుని, ఉన్న ఊర్లో ఉంటే వచ్చే పోయే వారితో పని జరగదని, సుందర నగరమైన వైజాగునకు మకాం మార్చి కొన్ని నెలలు చేసిన ఒంటరి తపస్సు ఫలితమే ఈ పుస్తకం.

ఈ పనిని పూర్తిచేయడంలో ఎంతో మంది ప్రత్యక్ష, పరోక్ష సహకారం ఉంది. ఈ ప్రయత్నంలో నాకు ఎదురైన అనుభవాల వల్ల తెలిసిన సత్యం ఒకటుంది. మనం ఎన్నో చేయాలని తలపెడతాం. ఏదో చేయాలని అనుకుంటాం. ఆఖరుకు ఒక్కొక్కసారి మనం ఆశ్చర్యపోయే విధంగా ఫలితం ఉండొచ్చు. నాకు ఇక్కడ పోతనామాత్యుని మాటలు గుర్తుకువస్తున్నాయి. ''పలికెడిది భాగవతమట, పలికించెడివాడు రామభద్రుండట!'' ఒక ఆశయం అంటూ ఉండాలేగానీ ప్రకృతి ఎన్ని విధాలుగా సహాయపడుతుందో నాకు మరోసారి అనుభవమైంది. ఈ ప్రయత్నంలో సహకరించిన నా కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, శ్రేయోభిలాషులకు నా కృతజ్ఞతలు.

ఈ పుస్తక రచనలో ఉపయోగపడిన ఎంతో మంది రచయితలకు అందరి తరపునా నా మనఃపూర్వక కృతజ్ఞతాభినందనలు తెలియజేసుకుంటున్నాను.

ఈ పుస్తకాన్ని ఇంతగా ఆదరించి, పుస్తకాలు, సి.డి.లు, ఉపన్యాసాల ద్వారా పదిమందికి ఉపయోగపడే భాగ్యాన్ని కలిగించినందుకు తెలుగు ప్రజలందరికీ నా కృజజ్ఞతలు. నేను వ్రాసిన మరో పుస్తకం ''ది ఫైర్'' కూడా మీకు ఉపయోగపడుతుందని ఆశిస్తూ...

**– వేణు భగవాన్**

*నాకు బాగా స్ఫూర్తినిచ్చిన పుస్తకం "సీక్రెట్". మనకున్న లక్ష్యాన్ని ప్రతిరోజూ ఒక పేపర్ మీద రాసుకోవడం ద్వారా లక్ష్యసాధన సులువుగా సాధించవచ్చంటూ రచయిత వివరించిన తీరు నిజంగా అద్భుతం. ఈ పుస్తకం చదివిన తర్వాత కలెక్టర్ కావాలనే కోరిక నాలో మరింత రెట్టింపయింది.*

***– చాముండేశ్వరి, డి.ఎస్.పి. (గ్రూప్ 1 విజేత)***

(కర్టెసీ: సాక్షి దిన పత్రిక, ఆగస్ట్ 20, భవిత–పేజీ 12)

***చాలా పుస్తకాలు తెల్ల కాగితాలపై పరచిన అక్షర సమాధులు. ఈ పుస్తకం తెల్లకాగితాలు. అవి అక్షరాలు కాదు. జీవాలు.***

***– శ్రీ సిరివెన్నెల సీతారామశాస్త్రి***

*If you like to present an invaluable gift to your friends, relatives or employees, this is it. If you like to help them silently, encourage them to read this book.*

***– PNS Murthy***

***General Manager, GMR Foundation, Rajam.***

లక్ష్యాలు ఏ విధంగా నిర్దేశించుకోవాలి, అవి ఎలా సాధించాలో మార్గాలతో పాటు కూలంకషంగా ప్రతి ఒక్కరికీ అర్థమయ్యే రీతిలో తన గమ్యాన్ని ఒక లక్ష్యంగా మార్చుకుంటే ఆ వ్యక్తి ఒక శక్తి ఎలా అవుతాడో స్పష్టంగా చెప్పిన, నేను చదివిన పుస్తకం ది–సీక్రెట్. ఏ కార్యక్రమంలో అయినా అభినందిస్తూ బొకే ఇవ్వడం నా అలవాటు. ఈ పుస్తకం చదివాకా ఈ బుక్కునే బొకేగా ఇవ్వడం మొదలుపెట్టాను. ఎందుకంటే బొకే అయితే వాడిపోతుంది. ఈ బుకే ఇస్తే జీవితం చిగురిస్తుంది.

– గంపా నాగేశ్వరరావు, LIC డెవలప్‌మెంట్ ఆఫీసర్, రచయిత, మోటివేటర్.

పుస్తకాలు రెండు రకాలు. చదివే పుస్తకాలు. చదివించే పుస్తకాలు. ఈ పుస్తకం రెండో కోవకు చెందినది. ఆ సీక్రెట్ ఏంటో తెలుసుకోవాలంటే ఈ సీక్రెట్ అందరూ చదవాల్సిందే. మంచి పుస్తకం చదవగలగడం కూడా ఒక యోగమే. అటువంటి యోగాన్ని పాఠకుల్లో ప్రచోదనం చేయడంలో ఈ గ్రంథం కృతకృత్యమైంది. రచయిత అనుభవ సారాన్ని అక్షరీకరించి అందించిన అద్భుత గ్రంథమిది. అందుకుని ఆచరించినవారు ధన్యులు.

**– వాకాడ శ్రీనివాస్, 'విజయం నా జన్మహక్కు' రచయిత, టీచర్.**

*This is a book that everyone, especially youth, should atleast read once. I felt, this kind of knowledge should be implemented as some course at Secondary / Degree level where 'Youth' could mould their life very easily. The way the author expressed various aspects in Life are really amazing. They are so practical and very close to our daily life. Every parent, teacher should read this book.*

**– *Chinnababu*** *Engineer, Lecturer*

*గెలుపుకి నిదర్శనం చిరునవ్వు. మనల్ని నవ్వకుండా చేసేవి బలహీనతలు, సమస్యలు. మనం అధిగమించలేని బలహీనత – సమస్య అవుతుంది. ఇది క్షమార్హం కాదు. బయటపడగలిగే సమస్యల గురించి విచారించటం మానేసి, ఆలోచించాలి. 90% సమస్యలు ఈ విధంగానే పరిష్కారం అవుతాయి. మనం అధిగమించలేని సమస్యలు మిగతా 10%లో ఉంటాయి. హెచ్.ఐ.వి పాజిటివ్, మరుసటి రోజు ఉరిశిక్ష, కేన్సర్ అని డాక్టర్ చెప్పడం మొదలైనవి ఈ విభాగంలోకి వస్తాయి. మిగతా 90% గురించి విచారించడం మానేస్తే, ఈ 10% కూడా మనల్ని బాధించడం మానేస్తాయి. భగవద్గీత చెప్పినా, బుద్ధుడు చెప్పినా ఇదే ఫిలాసఫీ. ఈ పుస్తకంలో వేణు భగవాన్ చెప్పింది కూడా ఇదే.*

**– యండమూరి వీరేంద్రనాథ్**

వేణు వ్రాసినటువంటి ఈ పుస్తకం గురించి చెప్పేముందు ఒక విషయం చెప్పాలి. తెలుగులో ఇంతకుముందు పుస్తకాలు చాలా వచ్చాయి. ఇంతకంటే మంచి పుస్తకాలుండొచ్చు, గొప్ప పుస్తకాలుండొచ్చు. అయితే ఆ పుస్తకాలకీ, ఈ పుస్తకానికీ ఉన్న ఒక గొప్ప వ్యత్యాసం ఏమిటంటే ఈ పుస్తకంలో ఒక హార్ట్ ఉంది. ఒక సోల్ ఉంది. ఈ రచయితలో నాకు నచ్చిన అంశం ఏమిటంటే ఈ పుస్తకంలో కమర్షియల్ ఏటిట్యూడ్ కంటే ఈ పుస్తకం పదిమందికి ఉపయోగ పడాలనేటటువంటి తపన నాకు ఈ రచయిత వేణు భగవాన్‌లో కనపడింది.

ఈ పుస్తకంలో చాలా గొప్ప అంశాల్ని వేణు ప్రస్తావించాడు. అవి, మనిషికి ఆర్థిక స్వేచ్ఛ ఎంత ముఖ్యం, మనసు పని చేసే విధానం, మనల్ని మనం ఎలా మోటివేట్ చేసుకోవాలి, గోల్స్ ఎలా పెట్టుకోవాలి, మనిషి జీవితం యొక్క ప్రయోజనం, అది ఎలా తెలుసుకోవాలి.

ఇందులో చెప్పిన విషయాలు వేణు తన స్వీయానుభవంతో వ్రాసినవి. కొన్ని పుస్తకాలు చాలా గొప్పగా ఉంటాయి. అందులోని విషయాలు ఆచరణలో సాధ్యం కావు. కానీ ఈ పుస్తకంలో ప్రతి విషయమూ మనం చేయగలిగినవే.

వేణులో ఒక రచయితే కాదు. ఒక గొప్ప మోటివేటర్ ఉన్నాడు. ఇలాంటి మోటివేటర్స్ మనకి, మన తెలుగు వాళ్ళకి దొరకడం అనేది నిజంగా చాలా అదృష్టం. వేణు లాంటి మంచి మోటివేటర్స్ మనకి ఉన్నారు. ఇలాంటి వారిని మనం బాగా ఉపయోగించుకుని, మనం కూడా బాగా అభివృద్ధిలోకి వచ్చి, మనం పదిమందికి ఉపయోగపడి, గొప్ప వ్యక్తులుగా మనని మనం తీర్చిదిద్దుకోవచ్చు. వేణు నిర్వహించే తరగతులు, పుస్తకాలు గానీ, ఈ పుస్తకం సీక్రెట్ గానీ మీకు ఖచ్చితంగా ఉపయోగపడతాయి. అభినందనలతో....

**కె. నాగబాబు**

సినీ నిర్మాత, నటుడు

అంజనా ప్రొడక్షన్స్ అధినేత

# విషయసూచిక


1. **లక్ష్యం** ................................ 9

ప్రతిభతో కూడిన లక్ష్యం ................................ 15

మార్పుతో పాటు మారడం ఎలా? ................................ 27

2. **విలువలు** ................................ 31

మీ విలువలను గుర్తించండి ................................ 36

3. **డబ్బు ముఖ్యం** ................................ 39

డబ్బుకు సంబంధించిన మాటలు ................................ 42

డబ్బు పట్ల మన భావాలు ................................ 45

4. **మైండ్ నెట్ వర్క్** ................................ 61

మైండ్ పనిచేసే విధానం ................................ 66

అలవాట్లే జీవితం ................................ 69

5. **భావప్రపంచం** ................................ 74

భావ తరంగాలు ................................ 76

భావ ప్రపంచం–ఇంటర్ నెట్ ................................ 79

6. **ప్రేరణ** ................................ 83

మిమ్మల్ని మీరు మోటివేట్ చేసుకోవడం ఎలా? ................................ 86

7. **జీవిత ప్రయోజనం** ................................ 97

జీవిత ఆదర్శం ................................ 106

8. **జీవిత లక్ష్యం** ................................ 108

ఇష్టమైన పనిని గుర్తించడం ................................ 110

మీ శక్తి యుక్తులు ఏమిటి? ................................ 111

లక్ష్యాలు ఎలా పెట్టుకోవాలి? ................................ 121

9. **మీ కలలు ఏమిటి?** ................................ 125

జీవిత ప్రధాన లక్ష్యం ................................ 128

**మలిమాట** ................................ 137

## సమున్నత లక్ష్యాలు నిర్దేశించుకోండి:

సమున్నత లక్ష్యాలు నిర్దేశించుకోకపోవడం నిజంగా నేరం.

లక్ష్యాలు ఎప్పుడూ ఉన్నతంగానే ఉండాలి.

వైఫల్యాలు ఎదురైనా భయపడొద్దు.

వాటినించి పాఠాలు నేర్చుకోండి.

భయపడితే ఈ పోటీ ప్రపంచంలో నాయకులు కాలేరు.

క్రొత్త దారుల్లో నడిచినవారే

ఈ విజ్ఞాన యుగంలో విజేతలౌతారు.

అందరూ నడిచే బాటలో వెళితే వెనుకే ఉంటారు.

మీ వైన దారులు వెతుక్కోండి.

అప్పుడే మీ జీవితం సరైన బాటలో సాగుతుంది.

– డాక్టర్ అబ్దుల్ కలామ్

# 1

# లక్ష్యం

*''ఎటువంటి పనికైనా ఆరంభం ఓ ముఖ్యమైన ఘట్టం అవుతుంది''*

**– హోరేస్**

మీ జీవిత లక్ష్యం ఏమిటి? అని ఎవరినైనా అడిగితే సంతోషంగా ఉండటమనో, దేనికీ లోటు లేకుండా ఉండాలనో, ఒడిదుడుకులు లేకుండా సాఫీగా సాగిపోతే చాలనో, లాంటి సమాధానం చెప్తారు. మరి కొంత మంది ఒక ఇంజనీరు కావాలనో, వ్యాపారవేత్త కావాలనో, చెప్తారు. కొంత మంది లక్ష్యమా! – అదెందుకు?, పూర్వం విజయాలు సాధించినవారంతా ఇలా లక్ష్యాలు అవీ వ్రాసుకోలేదే, అనొచ్చు! పోనీ ఇలా వ్రాసుకుంటున్నవాళ్లందరూ విజయం సాధిస్తారని మీరు గ్యారంటీ ఇస్తారా? అనీ అనవచ్చు. తప్పకుండా వీరి వాదంలో నిజం ఉందని నేను చెప్పగలను.

చాలా మంది జీవితంలో బిజీగా ఉంటారు కానీ, ఎటు వెళ్తున్నారో, ఎందుకు వెళ్తున్నారో తెలియకుండా పరుగు పెడుతుంటారు. ప్రపంచం మొత్తం మీద ఈ లక్ష్యం అన్న విషయంపై కొన్ని వేల పుస్తకాలు వచ్చాయి. అయినా ఇప్పటికీ కేవలం 5 శాతం కంటే తక్కువ మంది మాత్రమే సరైన లక్ష్యాలను ఏర్పరుచుకొంటున్నారు. మన సమాజంలో కేవలం 3 శాతం కన్నా తక్కువ మంది మాత్రమే జీవితంలో వారికి కావలసినట్టుగా బ్రతగ్గలుగుతున్నారు.

లక్ష్యం విషయంలో కొంతమంది ఒక్కొకసారి కావలసినది పొందుతున్నారు, మరొకసారి లేదు. అంటే లక్ష్యం ఏర్పరచుకుంటే మంచిదా లేక జీవితం ఎలా నడిస్తే అలా గడిపేయడం ఉత్తమమా అని ఎవరికైనా సందేహం కలగక మానదు. నాకూ ఈ సందేహమే కలిగింది, ఎందుకంటే నేను నేర్చుకున్న వ్యక్తిత్వ వికాస శిక్షణ వల్ల ఒక 5 సంవత్సరాలు ఎనలేని లాభం పొందాను. నేను పెట్టుకున్న ప్రతి లక్ష్యం నెరవేరింది. ప్రతి వస్తువూ పొందగలిగాను. అయితే ఆ తరువాత వ్యతిరేక ఫలితాలు వచ్చాయి. ఇలా ఎందుకు జరుగుతుందో అర్థమవలేదు. జయాపజయాలు సర్వ సాధారణం, అందులో సందేహం లేదు. కానీ ఒక ఎత్తుకు వెళ్లాక క్రిందకు పడడం కొంచెం నొప్పి గానే ఉంటుంది.

అదీ ఆర్థిక విషయాల్లో. అయితే ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఎంతో ఉత్సాహంతో, చిన్న వయసులోనే విజయం సాధించిన యువత మరీ ఇలా ఎదురు దెబ్బలు తినడం, ఎన్నో ఒత్తిడిలకు గురౌవడం నాలో ఆలోచన రేకెత్తించింది.

కొంతమంది తమ లక్ష్య సాధనకు ఎంతో కష్టపడుతుంటారు. ఒక లక్ష్యం తరువాత మరొక లక్ష్యం సాధించడంలో నిమగ్నమౌతుంటారు. అయితే వీరిలో చాలా మందికి అంతిమ లక్ష్యం ఏమిటో అవగాహన ఉండదు. ఊహించండి, రైల్వే స్టేషనులో మీరు ఎక్కాల్సిన రైలు బయలుదేరి పోవడం గమనించి, పరుగుపెట్టి, ఎంతో శ్రమ పడి ఆ రైలును అందుకున్నాక, మీరు ఎక్కింది తప్పు రైలని తెలిస్తే ఎలా ఉంటుంది?

ఈ రోజు పరుగులు తీస్తున్న వారిలో ఎంతమంది, నిజంగా విజయం వెపు వెళ్తున్నారు? లేదా విజయం వైపు అనుకొని విజయానికి వ్యతిరేక దిశలో పరుగెడుతున్నారా అన్నది తెలుసుకోవలసిన విషయం.

స్వయంగా ఆచరించి ప్రయోగించిన ఎన్నో ముఖ్యమైన విషయాలను ఈ పుస్తకంలో పొందు పరచడం జరిగింది. వీటిలో కొన్ని ప్రత్యక్షంగా చెప్పినా, మరికొన్ని పరోక్షంగా చెప్పడం జరిగింది. ఆసాంతం చదివినవారికి ఈ పుస్తకంలో ఉన్న అక్షరాలేగాక మరెన్నో అర్థమవుతాయి.

## విజయమంటే ప్రయాణం, గమ్యం కాదు.

1953 లో యేలే యూనివర్శిటీ వారు ఫైనల్ ఇయర్ విద్యార్థులచే వారి జీవిత లక్ష్యం గురించిన ప్రశ్నాపత్రం సేకరించడం జరిగిందట. అందులో కేవలం 3 శాతం మంది మాత్రమే తమ జీవితంలో ఆశయం గురించి స్పష్టంగా వ్రాసారు. 20 సం॥ల తరువాత అదే తరగతి వారిని కలిసిన తరువాత ఈ యూనివర్సిటీ వారు తెలుసుకున్నది ఈ 3 శాతం వ్యక్తులు సంపాదించిన ఆస్తులు, మిగతా 97 శాతం సంపాదించిన ఆస్తుల కన్నా చాలా ఎక్కువట. అంటే దీనర్థం మిగతా వారు ప్రయత్నించలేదని కాదు, వారూ ఎన్నో వ్యాపారాలు, ఉద్యోగాలూ చేసినా దేనిలోనూ అగ్రస్థానానికి చేరలేకపోయారు. ఇలాంటి ఎన్నో పరిశోధనలు తెలియచేసే సత్యం, జీవితం పట్ల స్పష్టమైన అవగాహన తో పని చేస్తే, విజయం వరిస్తుందని.

ఈ ఉదాహరణ ఇంచుమించు ప్రతీ పర్సనాలిటీ బుక్ లోనూ, కోర్సులోనూ చెబుతారు. లక్ష్యం అవసరం అని బోధపడుతుంది. కానీ తన స్వభావానికి, ప్రతిభకు, విలువలకు అనుగుణంగా ఏ రకంగా ప్రణాళిక వేసుకోవాలనేది తెలియదు.

భారత దేశానికి ఉన్న ఘన చరిత్ర బహుశా ప్రపంచంలో ఏ నాగరికతకూ ఉండకపోవచ్చు. ఎన్నో లక్షల సంవత్సరాలక్రితమే నాగరికంగా జీవించిన భరతఖండం ఎంతో మంది గొప్పవారికి

జన్మభూమి. ఆర్యభట్ట నుండి అబ్దుల్ కలాం వరకూ ప్రపంచం విస్మయం చెందే మేధావులు పుట్టిన ఈ దేశ యువత తెలివితేటలు, నైపుణ్యం గుర్తించి వారిని ఆ దిశగా ప్రోత్సహించే విధ్యావిధానం మనకు లేకపోవడం బాధాకరం.

ఎంచుకున్న ఉద్యోగం/వ్యాపారం తన స్వభావానికి, సామర్ధ్యానికి, విలువలకు అనుగుణంగా లేకపోతే ఎంత కష్ట పడినా సుడిగుండంలో పడిన నౌక లాగా వేగంగా తిరిగినా, ఆయాసం మిగులుతుంది కానీ ఆశయం ఫలించదు. ఎంతో కష్టపడి విజయం అనే నిచ్చెన ఎక్కిన తరువాత, ఎక్కినది తప్పు గోడ అని తెలిస్తే, సమయం వృధా కాదు. ఒక జీవితమే వృధా.

*మీ శక్తియుక్తులు తెలుసుకుని, మీ జీవితాన్ని ఎలా డిజైన్ చేసుకోవచ్చో, మీ ప్రవృత్తిని గుర్తించి వృత్తిగా ఎలా మార్చుకోవచ్చో తెలియచేసేదే ఈ పుస్తకం.*

## లక్ష్యం అంటే !

ఒక పనిని నిర్ణీత కాలంలో పూర్తి చేయాలనే సంకల్పమే లక్ష్యం. లక్ష్యం అంటే ఖచ్చితంగా ఒక కోటి రూపాయలు సంపాదించడం లేదా ప్రధానమంత్రి అయిపోవడమే కానక్కరలేదు. అది చిన్న ఇల్లు కట్టుకోవడం దగ్గరనుంచి మీ చిన్నారి పాపతో పార్కుకు వెళ్ళడం, ఒక కొత్త అలవాటు, కోరుకున్న వ్యక్తితో వివాహం కూడా లక్ష్యం కావొచ్చు.

అయితే జీవితాన్ని, విలువైన జీవితంగా మార్చుకోవాలంటే ఒక ఉన్నతమైన ఆశయం కావాలి. ఆ ఆశయం తనకూ, ఇతరులకూ, సమాజానికీ ఎంత ప్రయోజనకారిగా ఉంటే అంత ఉన్నతంగా ఆ వ్యక్తి జీవనం ఉంటుంది.

మీరు సాధించదలచుకున్న ఏ పనైనా అది మీ లక్ష్యం అని చెప్పవచ్చు. ఒక జీవిత కాలంలో సాధించదలచింది ఆశయం అనవచ్చు. ఆశయ మనే జీవిత గమ్యాన్ని చేరుకునే మార్గమే (విలువలే) ఆదర్శం.

ఏ ఒక్కరూ లక్ష్యాలు లేకుండా లేరు. ఉదయం లేచిన నుండి, ఆఫీసుకు వెళ్ళడం, ఫలానా బిల్లు కట్టడం, ఫలానా వారిని కలవడం, పరీక్ష పాసవడం, ఓ ఉద్యోగం సంపాదించడం, ఏదైనా వ్యాపారం చేయడం ఇవన్నీ లక్ష్యాలే కదా! కాకపోతే అంతిమ గమ్యం అంటూ లేని లక్ష్యాలు. దీని వల్ల జీవితం ఎటు తీసుకు వెళ్తుంటే అటు వెళ్తుంటారు. అధిక శాతం మంది ఇలాంటి జీవనం సాగించేస్తుంటారు. అయితే వీరికి కలల్లేవా అని మీరనుకోవచ్చు. లేకేం. బోల్డు ఉంటాయి, కానీ వాటిని ఎలా నిజం చేసుకోవాలో తెలియదు. కనుక అవి కేవలం కలలు గానే మిగిల్చేసుకుంటారు. కలలను లక్ష్యాలుగా మారిస్తే అవి నిజాలవుతాయి. నిజాలను అలక్ష్యం చేస్తే అవి కలలవుతాయి అన్నమాట అక్షర సత్యం, ఎందుకంటే ఏ పనీ చేయకపోతే చూస్తూ, చూస్తూనే జీవితం కళ్ల ముందే కలలా కరిగిపోతుంది కదా!

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1567**

* * *